# కుట్రలు, కుతంత్రాలకు భయపడం



తొగుటలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కొత్త ప్రభాకర్‌రెడ్డి కోలుకోవాలని రాంపూర్ ఆలయంలో బీఆర్ఎస్ నేతల పూజలు

- బీఆర్ఎస్ తొగుట అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి
- ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడిని నిరసిస్తూ ధర్నాలు
- క్షేమంగా తిరిగి రావాలని సర్వమత ప్రార్థనలు

తొగుట, అక్టోబర్ 31: ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ శ్రేణులు భయపడేది లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి హెచ్చరించారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం ఘటనను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తొగుటలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. ఈ ఘటనపై లోతుగా విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు రౌడీ రాజకీయాలకు నవంబర్ 30న తెరపడనుందని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దవాఖానలో చికిత్స పొందుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని రాంపూర్ మదనానంద శారదా క్షేత్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొగుట మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. క్షేమంగా తిరిగి రావాలని సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకరవర్మ, సర్పంచ్‌ల పోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, కోఆప్షన్ సభ్యుడు ఎండీ కలీమొద్దీన్, ఎంపీటీసీలు వెల్పుల స్వామి, కొమ్ము శరత్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు చిలువేరి రాంరెడ్డి, కుంభాల శ్రీనివాస్, చిలువేరి మల్లారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు పాల లక్ష్మణ్‌గౌడ్, సుతారి రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, రఘోత్తంరెడ్డి, చంద్రారెడ్డి, స్వామి, కనకయ్య, నర్సింహులు, సత్తయ్య, నరేందర్‌గౌడ్, పోచయ్య, ఐలయ్య, ఎల్లయ్య, అమీర్, అబీద్, యాదగిరి, సుభాష్, అశోక్, స్వామి, చంద్రం, శ్రీనివాస్‌గౌడ్, భిక్షపతి, రాజిరెడ్డి, సురేశ్‌గౌడ్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, వెంకట్, స్వామిగౌడ్, శ్రీధర్, నరేందర్, సంతోష్, లక్ష్మారెడ్డి, భాస్కర్, స్వామి, మల్లేశం, పెంటోజి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్, రాయపోల్‌లో బంద్ సంపూర్ణం



దౌల్తాబాద్‌లో మూసిఉన్న వ్యాపార సంస్థలు

రాయపోల్, అక్టోబర్ 31: దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో సోమవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై మంగళవారం కుడా సూరంపల్లి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిందితులను వెంటనే గుర్తించి శిక్షించాలని మాజీ ఎంపీటీసీ సత్యం ఆధ్వర్యంలో గ్రామస్తులు, బీఆర్ఎస్ నేతలు నివాదాలు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆలయల్లో ప్రత్యేక పూజలు చేశారు. దౌల్తాబాద్, రాయపోల్ మండలాలతో పాటు పలు గ్రామాల్లో బంద్‌ను సంపూర్ణంగా పాటించారు.

## ఎంపీపై దాడి బాధాకరం

దుబ్బాక టౌన్, అక్టోబర్ 31: మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి జరగడం అత్యంత బాధాకరమని, కత్తితో దాడి చేసిన నిందితుడిపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తెలంగాణ దళిత గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్లు గుర్రాల శ్రీనివాస్‌మాదిగ, కరికె శ్రీనివాస్, వనం రమేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం దుబ్బాకలో వారు విలేకరులతో మాట్లాడారు.

## దుండగుడిని శిక్షించాలని ఫిర్యాదు



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

రాయపోల్, అక్టోబర్ 31: ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని దండోరా శివరాజ్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన రాజుతోపాటు దుబ్బాక, దౌల్తాబాద్‌కు చెందిన కొంతమంది విలేకరులపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు దారా సత్యనారాయణ, యాదగిరి, శివ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ తదితరులున్నారు.

**ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం దారుణం**

దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి జరగడం దారుణమని దుబ్బాక నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్‌రాజ్ అన్నారు. మంగళవారం సూరంపల్లిలోని పాస్టర్ అంజయ్యతో కలిసి హత్యాయత్నం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. నియోజకవర్గ పాస్టర్లు సత్యం, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పాల్, దినాకర్ రాజు, ధానియల్ ఉన్నారు.

# ఎంపీ కోలుకోవాలని పూజలు



ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని చేగుంట మండలం వడియారం చర్చిలో బీఆర్ఎస్ నేతల ప్రార్థనలు

చేగుంట, అక్టోబర్ 31: దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని చేగుంట, నార్సింగి మండలాల్లోని పలు దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, బీ కొండపూర్ సర్పంచ్ బాల్‌నర్సు, ఎంపీటీసీ నవీన్, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, చేగుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనక్ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మీరఘురాములు, సుభాష్‌రెడ్డి, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపూర్, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, మ్యాకల పరమేశ్, మాజీ చైర్మన్ కోమండ్ల నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పట్నం తానీషా, యాదగిరి, రాంచంద్రం, సోమ సత్యనారాయణ, నార్సింగి మండలంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ చిందం సబితారవీందర్, జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలరాం బాబు తదితరులున్నారు.

## అక్బర్‌పేట-భూంపల్లిలో బంద్



అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో నిరసన చేస్తున్న నాయకులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 31: బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన దుండగుడు రాజుతోపాటు ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, పార్టీ జిల్లా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో బంద్ పాటించారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఘటన వెనుక ఉన్న దుండగులను వెంటనే పట్టుకొని చట్టం కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. సభ్య సమాజంలో ఓటుతోనే గెలవాలే కాని హత్య రాజకీయాలతో కాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు బోయ శ్రీనివాస్, నాయకులు సురేశ్ గౌడ్, యదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలకు తావు లేదు



మిరుదొడ్డి రామాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మిరుదొడ్డి, అక్టోబర్ 31: దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు హత్యా రాజకీయాలకు తెర లేపడం మానుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై గటని రాజు కత్తితో దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మిరుదొడ్డి టౌన్‌లో బంద్ పాటించి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తోట కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్ రావు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వంద హామీల్లో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. దుబ్బాకలో హత్య రాజకీయాలను ప్రేరేపించే ఎల్లం గౌడ్‌కు గతంలో దుబ్బాక కౌన్సిలర్ టికెట్ ఇచ్చిన చరిత్ర మీదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మిరుదొడ్డి టౌన్ అధ్యక్షుడు మండల సీనియర్ నాయకులు బాబు, బాపురెడ్డి, భూంపతి గౌడ్, గొల్ల రాములు, బైరయ్య, సత్తయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభిమాన నేతకోసం... సర్వమత ప్రార్థనలు

దుబ్బాక, అక్టోబర్ 31: బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని మంగళవారం దుబ్బాక నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. దుబ్బాక మసీద్‌లో ముస్లింలతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ప్రార్థనలు చేశారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. కార్యక్రమాలలో దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, వైస్ చైర్మన్ అదికం సుగుణాబాలకిషన్, కౌన్సిలర్లు, బాలాజీ దేవాలయ ట్రస్టు చైర్మన్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక మసీదులో ముస్లిములతో కలిసి బీఆర్ఎస్ నేతల ప్రార్థనలు

## దుబ్బాకలో బీజేపీ కవ్వింపు చర్యలు

దుబ్బాక, అక్టోబర్ 31: బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంటే దుబ్బాకలో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ కవ్వింపు చర్యలకు పాల్పడటం విమర్శలకు తావిస్తున్నది. సహచర అభ్యర్థి ప్రాణాపాయస్థితిలో ఉంటే పరామర్శించాల్సింది పోయి ప్రచార సంబురాల్లో మునిగారు. ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన ఘటనకు నిరసనగా మంగళవారం నియోజకవర్గం బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అన్నివర్గాల వారు స్వచ్ఛందంగా బంధులో పాల్గొన్నారు. మరోపక్క ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని దేవాలయాల్లో పూజలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంగళవారం బీజేపీ అభ్యర్థి రఘునందన్ కావాలనే దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి, అప్పనపల్లి, హసన్‌మీరాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రచారం నిర్వహించి పలు వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేగాక దుబ్బాక పట్టణంలో బీజేపీ ప్రచార రథాలను తింపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఓ పక్క ఎంపీ ప్రభాకర్‌రెడ్డి హత్యాయత్నంపై ఆగ్రహంగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డారు. ఇదంతా జరిగినా బీఆర్ఎస్ శ్రేణులు సంయమనం పాటించారు. మంగళవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ శ్రేణులకు టెలిఫోన్ కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీశ్‌రావు ప్రచారంపై దిశా నిర్దేశం చేశారు. సంయమనం పాటించాలని సూచించారు.